# తెలంగాణ క్యాపిటల్

సోమవారం
12.08.2024


ఆయన ఓ నిరుద్యోగి.. ఆ నిరుద్యోగమే ఒక గొప్ప ఆలోచనకి శ్రీకారం చుట్టుంది. నిరుద్యోగం ఉండొద్దు అనే ఆలోచనకి పునాది వేసి ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ వెలిసింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రస్తుత జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం మ్యాకవెంకయ్యపల్లి గ్రామంలో కొత్త మల్లారెడ్డి, రాజమ్మ దంపతులకు పుట్టిన ఆణిముత్యం కొత్త సతీష్ రెడ్డి కరీంనగర్ జిల్లా కేంద్రంలో పాఠశాల నుండి ఎంఎస్సీ మ్యాస్, బి.ఈ.డి పూర్తి చేసి ఒక ప్రైవేట్ కళాశాలలో లెక్చరర్గా తన ప్రస్థానం మొదలు పెట్టిన కొత్త సతీష్ రెడ్డి విద్యార్థులకు దగ్గర అయ్యారు. ఒక ప్రైవేట్ కళాశాలలో తన పేరు చూసి యాజమాన్యమే జలసి పడి పొమ్మన లేక పొగ పెడితే సతీష్ రెడ్డి సార్ లేకుంటే కళాశాలలో మేము ఉండము అని సతీష్ రెడ్డి కోసం విద్యార్థులు ఆందోళన చేసిన సందర్భాలు చాలా ఉన్నాయి. ప్రైవేట్ ఉపాధ్యాయుడిగా ఉన్న సమయాల్లో విద్యార్థులకు చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందు ఉండాలని విద్యార్థులకు సూచిస్తూనే ఉంటారు. డీఎస్సీ రాసి ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉద్యోగం చేయాలన్న అతని కోరిక అప్పటి ప్రభుత్వాలు డీఎస్సీ నోటిఫికేషన్ వేయక నిదుద్యోగిగా ఉన్న అతను ఇలా కాదు మనం మనకు చేతన యినంత నిరుద్యోగం తగ్గించాలనే ఉద్దేశంతో ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ ప్రారంభించారు. స్థాపించిన పది సంవత్సరాల్లో సుమారు రెండు వేలకు పైగా విద్యార్థులను ఆర్మీ, నేవీ, పోలీస్ ఉద్యోగాలు సాధించేలా చేశాడు. తెలంగాణలో ఎక్కడ ఆర్మీ ర్యాలీ నిర్వహించినా ఒక్కో ర్యాలీకి సుమారు ఇరవై లక్షలకు పైగా ఖర్చు చేసి విద్యార్థులకు ఫ్రీ భోజనం వసతి సదుపాయం చేసిన సందర్భాలు చాలా ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో ఆర్మీ కోచింగ్‌కి కేరాఫ్ అడ్రెస్ ఢిల్లీ డిఫెన్స్ అకాడమి విద్యార్థులు అంటున్నారు.


(తెలంగాణ క్యాపిటల్ బ్యూరో, కరీంనగర్)




## యువతకు సాయం

ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీలో పాల్గొంటున్న వేలాది మంది విద్యార్థులకు పది రోజుపాటు ఉచితంగా భోజన, వసతి సౌకర్యాలు కల్పిస్తూ రేకుర్తిలోని ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ నిర్వాహకులు ఆదర్శంగా నిలుస్తున్నారు. గతంలో కరీంనగర్ కలెక్టరేట్ రోడ్డులోని కరీంనగర్ ఫంక్షన్ హాల్‌ను పది రోజులపాటు ఆర్మీ అభ్యర్థుల కోసం అద్దెకు తీసుకొని.. యువకులకు సౌకర్యాలు అందించారు.ఆరు రోజులపాటు నిర్విరామంగా ఉచిత భోజనం, వసతి ఇస్తుంటామని చైర్మన్ కొత్త సతీష్ రెడ్డి అన్నారు. ర్యాలీలో వచ్చే యువకుల్లో ఎక్కువ మంది నిరుపేద కుటుంబాలకు చెందిన వారే ఉంటారని, ఖాళీ కడుపులతో పోటీలకు హాజరవుతుంటారని, వారు విఫల కాకుండా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటామని అంటున్నారు. ప్రతి రోజూ రెండు పూటలా భోజనం అందిస్తూ సహకరిస్తుంటామన్నారు. అలాగే.. ర్యాలీలో శారీరక సామర్థ్య పరీక్షలను విజయవంతంగా పూర్తి చేసిన అభ్యర్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలంటే రెండు రోజుల సమయం పడుతుందని, యువకులు వారి గ్రామాలకు వెళ్లి రావాలంటే సరిపోతదని,, అందుకే ప్రతిసారీ తాత్కాలిక గదులు ఏర్పాటు చేస్తుంటారు.




# దేశ సేవలో.. ఢిల్లీ డిఫెన్స్

## ఆర్మీ ర్యాలీ వేళ అవగాహన సదస్సులు

ప్రభుత్వం తరఫున ఆర్మీ ర్యాలీ నోటిఫికేషన్ రిలీజ్ వేళ.. ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ తరఫున ఊరూరా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. ఆయా రంగాల్లో ప్రముఖంగా సేవలందిస్తున్న వారితో అవగాహన కల్పిస్తున్నారు. యువతను దేశ సేవకు సంసిద్ధులను చేస్తున్నారు. వీరి అవగాహన సదస్సులతో చాలా మంది యువత ఆసక్తి తెచ్చుకొని ట్రైనింగ్ కోసం వచ్చి ఆర్మీ ర్యాలీలో పాల్గొంటున్నారు. అలా పదుల సంఖ్యలో సెలక్ట్ అయి సేవ అందిస్తున్నారు. ప్రభుత్వం తరఫున వస్తున్న ఆర్మీ రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్లలో ప్రతీ దాంట్లోనూ అకాడమీకి చెందిన అభ్యర్థులు సెలక్ట్ అవుతున్నారు.



**టెన్త్, ఇంటర్‌తో గవర్నమెంట్ ఉద్యోగాలు**

చాలా మంది విద్యార్థులు చదువు అబ్బక టెన్త్, ఇంటర్ మధ్యే ఆగిపోతుంటారు. అయితే అలాంటి వారికి కూడా లైఫ్ ఇవ్వాలనే ఉద్దేశంతో ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ నడిపిస్తున్నారు. అందులోభాగంగానే ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీకి శిక్షణ ఇస్తూ అటు ఉద్యోగ అవకాశం కల్పిస్తున్నారు. అంతేకాదు.. నిత్యం అవగాహన సదస్సులు నిర్వహిస్తూ ఉద్యోగాలు సాధించే అవకాశాలను యువతకు వివరిస్తున్నారు. ముఖ్యంగా శిక్షణకు వచ్చిన అభ్యర్థులకు రన్నింగ్ ఎలా చేయాలని.. ఏకగ్రతతో ఎలా ఉండాలి.. ఆహార నియమాలు ఎలా ఉండాలో వివరిస్తూనే.. అభ్యర్థులు వాటిని పాటించేలా కఠిన నిబంధనలు అమలు చేస్తున్నారు.

మనం హాయిగా స్వేచ్ఛావాయువులు పీలుస్తూ బతుకుతున్నామంటే దానికి కారణం సైనికులు. వారు తమ కుటుంబాలను విడిచి రాత్రింబవళ్లు కళ్లలో వత్తులేసుకొని దేశాన్ని కాపాడుతుంటేనే మనం గుండెలపై చేయివేసుకొని కంటినిండా నిద్రపోగలుగుతున్నాం. ఇలా దేశ సేవలో వేలాది సంఖ్యలో సైన్యం ఉంది. ఏటా పదుల సంఖ్యలో దేశానికి సైన్యం అందిస్తూ.. దేశ రుణం తీర్చుకుంటున్నది కరీంనగర్‌లోని ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ. ఎస్.. ఇక్కడ శిక్షణ తీసుకున్న చాలా మంది యువత ఇప్పుడు సైన్యంలో తమవంతు పోరాడుతోంది. టెర్రరిస్టులకు, టెర్రరిస్టు దేశాలకు అడ్డుగా నిలుస్తున్నారు. బార్డర్‌లో ఎలాంటి పరిస్థితులనైనా తట్టుకునేలా అలాంటి కఠినతరమైన శిక్షణ ఇక్కడే ఇచ్చి పంపిస్తున్నారు. నిపుణులైన, అనువజ్ఞులైన స్టాఫ్‌తో ట్రైనింగ్ ఇచ్చి దేశ సేవకు పంపిస్తున్నారు. ఇప్పటికే వేలాది మంది ఆర్మీకి ఎంపిక కావడం ఈ అకాడమీ గొప్పతనం. ఆ అకాడమీని నడిపిస్తున్న చైర్మన్ కొత్త సతీష్ రెడ్డి ప్రత్యేకత. దేశానికి ఆర్మీని అందించడమే లక్ష్యంగా.. ఎలాంటి లాభాపేక్ష లేకుండా సైన్యాన్ని తయారు చేస్తూ అకాడమీని సక్సెస్ ఫుల్‌గా నడిపిస్తున్నారు. కేవలం డిఫెన్స్ అకాడమీతోనే ఆగిపోకుండా జూనియర్ కళాశాల నిర్వహిస్తున్నారు. ఈ అకాడమీలో చేరిన వారికి ఏదో ఒక రంగంలో ఉపాధి దొరుకుందని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. దేశ సేవలోనే చేరుతానని దృఢ నిశ్చయంతో ఉన్న వారికి ఈ అకాడమీ ఫస్ట్ చాయిస్ అని అందరూ అంటుంటారు. ఇంకా మరిన్ని ఈ అకాడమీ విశేషాలు తెలుసుకుందాం..

- శిక్షణనిస్తూ.. ఆర్మీ సైన్యాన్ని తయారుచేస్తూ..
- కోచింగులో టాప్ ప్లేసులో అకాడమీ
- నిబద్ధత, అనుభవం కలిగిన స్టాఫ్
- అకాడమీతోపాటే జూనియర్ కళాశాల
- పలు సేవా కార్యక్రమాలకూ పెద్దపీట
- నిత్యం వందలాది మంది యువకులు ఆర్మీకి ఎంపిక

## కఠిన శిక్షణ.. కఠిన నిబంధనలు

ఆర్మీలో చేరి.. దేశానికి సేవ చేయాలనే లక్ష్యంతో ఉన్న వారినే ముందుగా ఈ అకాడమీలో చేర్చుకుంటారు. ముందే అకాడమీలోని నియమ నిబంధనలు విద్యార్థులకు చెప్పి ఆ తర్వాతే శిక్షణ ప్రారంభిస్తారు. యువతకు కఠోర శిక్షణ అందించడమే కాకుండా.. స్టాఫ్ కూడా వారికి నిత్యం అందుబాటులో ఉంటూ అండగా నిలుస్తున్నారు. యువకులు ఆర్మీకి సెలక్ట్ అయ్యేందుకు పాలుపంచుకుంటున్నారు. ఏ ఉద్యమమైనా యువజనుల ఉత్సాహంతోనో, అనుభవజ్ఞుల సలహా సంప్రదింపులతోనో ముందుకు సాగుతుంటుంది. దురాక్రమణను ప్రతిఘటించాలంటే కూడా యువకులే దానికి వెన్నెముకగా నిలువక తప్పదు. అలాంటి యువతను దేశానికి ఆర్మీగా అందిస్తూ కరీంనగర్‌లోని ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ ఆదర్శంగా నిలుస్తోంది. ఏటా వందలాది సంఖ్యలో యువతను ఆర్మీకి అందిస్తూ దేశ సేవకు పంపిస్తోంది. ఉదయాన్నే శిక్షణ ప్రారంభించడమే కాకుండా ఆర్మీకి సెలక్ట్ అయ్యేందుకు ఎలాంటి పద్ధతులు అవలంబించాలో వివరిస్తూ ముందుకు సాగుతున్నారు.



## ప్రతీ నోటిఫికేషన్‌లో ఉద్యోగాలు

డిఫెన్స్ రంగం నుంచి వెలువడే ప్రతీ నోటిఫికేషన్‌లోనూ మా అకాడమీ విద్యార్థులు ఉద్యోగాలు సాధిస్తున్నారు. ఇప్పటివరకు వేలాది సంఖ్యలో ఉద్యోగాలు పొందారు. పదో తరగతి, ఇంటర్మీడియెట్ విద్యార్హతతో చిన్న వయస్సులోనే ఉద్యోగాలు సాధించేందుకు డిఫెన్స్ రంగం చక్కని మార్గం. ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్, కోస్టల్ గార్డ్, ఎన్డీఏ, పార్లమెంటరీ ఫోర్స్‌లలో ఉద్యోగాలు పొందేందుకు ఫిజికల్, రాత పరీక్ష కోచింగ్ ఇస్తున్నాం.

- కొత్త సతీష్ రెడ్డి,
ఢిల్లీ విద్యాసంస్థల చైర్మన్










# జవాన్లే రియల్ హీరోస్

## కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**(తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్)**

సాహసోపేత నిర్ణయాలకు కేరాఫ్ అడ్రస్ ప్రధానమంత్రి నరేంద్రమోదీ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. దేశభక్తి విషయంలో రాజీలేని ధీరత్వం మోదీ సొంతమన్నారు. 370 ఆర్టికల్ రద్దుతో జమ్మూకాశ్మీర్ భారత్ లో అంతర్భాగమేనని చాటి చెప్పడమే కాకుండా 'ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్, దో నిషాన్ నహీ చలేగా అని నిరూపించిన ధీరోధాత్తుడు నరేంద్రమోదీ అని కొనియాడారు. కేంద్రం తీసుకొచ్చిన 'అగ్ని పథ్' స్కీం ఎంతో మంచిదని, దీనిపై ప్రతిపక్షాలు లేనిపోని రాద్ధాంతం చేసి విద్యార్థులను రెచ్చగొట్టి లబ్ది పొందాలని చూశాయన్నారు. ఈ స్కీంలో ఏమైనా ఇబ్బంది ఉంటే ప్రభుత్వం పరిష్కరించేందుకు సిద్ధంగా ఉందే తప్ప విపక్షాల వలలో పడి విద్యార్థులు మోసపోవద్దని కోరారు. ఆదివారం కరీంనగర్‌లోని రేకుర్తి రాజశ్రీ గార్డెన్‌లో నిర్వహించిన ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ 'ఫ్రెషర్స్ డే' కార్యక్రమానికి బండి సంజయ్ ముఖ్య అతిథిగా హాజరై చేసిన ప్రసంగం విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలిచింది.

'మీరంతా ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ వంటి ఉద్యోగాల కోసం డిఫెన్స్ రంగాన్ని ఎంచుకోవడం నిజంగా చాలా గ్రేట్. ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ లో పనిచేయడమంటే దేశానికి సేవ చేయడమే. అంత గొప్ప అవకాశం కోసం ఎదురు చూస్తున్న మీరంతా నిజంగా దేశభక్తులే. విద్యార్థుల్లో దేశభక్తి, నైతిక విలువలు పెంచుతూ క్రమశిక్షణను అలవర్చుతూ అత్యున్నతంగా తీర్చిదిద్దుతున్న ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ నిర్వాహకులకు హ్యాట్సాఫ్ చెబుతున్నా. నా దగ్గరున్న సమాచారం మేరకు... గత ఏడేళ్లలో ఈ అకాడమీ నుండి దాదాపు 2 వేల మంది విద్యార్థులు ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ ఉద్యోగాలకు ఎంపికయ్యారంటే.. ఆషామాషీ వ్యవహారం కాదు. ఎంతో నిబద్ధతతో, పట్టుదలతో శిక్షణనిస్తూ విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ఢిల్లీ ఢిఫెన్స్ అకాడమీ నిర్వాహకులకు నా అభినందనలు. టెన్త్, ఇంటర్మీడియట్ విద్యార్హతతోనే డిఫెన్స్ ఉద్యోగాలు సాధించాలనే తపనతో చిన్న వయసులోనే డిఫెన్స్ శిక్షణ అకాడమీలో చేరి పట్టుదలతో శ్రమిస్తున్న మీ అందరికీ అన్నగా ఆశీర్వదిస్తున్నా. దేశం కోసం సేవ చేయాలని మిమ్ముల్ని ఇక్కడికి పంపిన మీ తల్లిదండ్రులు నిజమైన దేశభక్తులు.. వారందరికీ హ్యాట్సాఫ్. ఆర్మీలో పని చేయడం అంటే దేశానికి సేవ చేసే అవకాశం దొరకడమే. ఈ అవకాశం అందరికీ లభించదు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'అగ్నిపథ్' అనే ఒక గొప్ప పథకాన్ని ప్రవేశపెట్టారు. అగ్నిపథ్ స్కీం రావడంతో పెద్ద ఎత్తున అగ్నివీరులుగా గుర్తించి నాలుగేళ్ల పాటు శిక్షణ ఇస్తున్నాం. నాలుగేళ్ల తరువాత వంద మందిలో 25 శాతం మందిని సెలెక్ట్ చేసి ఆర్మీలో చేర్చుకుంటున్నాం. మిగిలిన వాళ్లకు కార్పస్ ఫండ్ పేరిట 5 లక్షలతోపాటు కేంద్రం మరో 5 లక్షలు, మరో లక్ష వడ్డీ కలిపి మొత్తం 11 లక్షల రూపాయలకు నగదును కేంద్రం అందజేస్తుంది. భవిష్యత్తులో జరిగే ఆర్మీ రిక్రూట్‌మెంట్ లో అగ్ని వీరులకు 10 శాతం రిజర్వేషన్ కోటాను ప్రకటించింది. 4 ఏళ్లపాటు ఉద్యోగం చేసే సమయంలో ఏదైనా జరిగితే 48 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ వస్తుంది. విధి నిర్వహణలో చనిపోతే 44 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా (నష్ట పరిహారాన్ని) కూడా చెల్లించడం జరుగుతుంది. ఈ సర్వీసులో అంగవైకల్యం కలిగితే కూడా పరిహారం అందజేస్తుంది. కాంగ్రెస్, కమ్యూనిస్టు నేతలైతే మోదీ ప్రభుత్వంపై విషం చిమ్మారు. మోదీ ప్రభుత్వం అసలు ఉద్యోగాలే భర్తీ చేయలేదని, ఉపాధి కల్పించలేదని దుష్ప్రచారం చేశారు' అని అన్నారు.

'సాహసోపేత నిర్ణయాలు తీసుకోవడంలో కేరాఫ్ అడ్రస్‌గా మోదీ నిలిచారు. దేశభక్తి విషయంలో రాజీలేని ధీరోధాత్తుడు మోదీ గారు. పంద్రాగస్టు నాడు దేశమంతా జాతీయ పతాకాన్ని ఎగరేసి సంబురాలు జరుపుకుంటే.. కాశ్మీర్ లో బాంబు పేలుళ్లు జరిగేవి. కాశ్మీర్ లో ఈ దేశ పతాకాన్ని ఎగరేయరు. ఈ దేశ పౌరులు కాశ్మీర్ లో గజం జాగా కూడా కొనే అవకాశం లేదు. అక్కడి వాళ్లను పెళ్లిళ్లు చేసుకునే అవకాశం లేదు. ఈ మేరకు కాంగ్రెస్ పాలకులు 370 ఆర్టికల్‌ను తీసుకొస్తే ఏక్ దేశ్ మే దో విధాన్.. దో ప్రధాన్.. దో నిషాన్ నహీ నహీ చలేగా అంటూ శ్యామాప్రసాద్ ముఖర్జీసహా ఎంతో మంది కార్యకర్తలు, సైనికులు పోరాడి ప్రాణత్యాగం చేశారు. ఈ విషయాన్ని గమనించిన మోదీ 370 ఆర్టికల్‌ను రద్దు చేసి కాశ్మీర్ భారత్ లో అంతర్భాగమేనని ప్రపంచానికి చాటి చెప్పారు. ఈ దేశాభివృద్ధి కోసం మోదీ చేస్తున్న క్రుషిలో మీరంతా భాగస్వాములు కావాలి' అని కోరారు. అలాగే ఈ దేశానికి రియల్ హీరోలు జవాన్లే. అందుకే మోదీ గారు దీపావళి పండుగ సంబురాలు సరిహద్దులకు వెళ్లి జవాన్ల మధ్యే జరుపుకుంటారు. మీకు పరమ వీర చక్ర విక్రమ్ బాత్రా గుర్తున్నాడా? ఆర్మీలో ఆయన పేరు తెలియని వాళ్లే ఉండరు' అని పేర్కొన్నారు.















